www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 17 నవంబర్ 2022

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. మహిళా రైతు బలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యుదాఘాతంతో మృతి చెందిన సువర్ణ

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం.. ఓ మహిళా రైతు ప్రాణాలను బలిగొంది. ఇటీవలే చాపాడు మండలం పెద్ద చియ్యపాడులో విద్యుత్ షాక్‌తో ముగ్గురు రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సంఘటన మరువకముందే జమ్మలమడుగు మండలం పెద్దదండ్లూరు గ్రామంలో పొలం చేసుకుంటు విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతిచెందారు. గ్రామస్తుల వివరాల మేరకు.. తిప్పయ్య గారి సువర్ణ (47) బుధవారం తన సొంత పొలంలో వ్యవసాయ పనులకు వెళ్లారు. 11 కెవి విద్యుత్ తీగలు తమ పొలంలో తెగిపడిన విషయం గమనించక పోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందారు. అధికారుల అలసత్వమే ప్రమాదానికి కారణమని గ్రామస్తులు తెలుపుతున్నారు. మృతురాలికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారునికి, కుమార్తెకు వివాహమైంది. ఆమె మృతితో భర్త తిప్పయ్య గారి వెంకట సుబ్బయ్య, బంధువులు కన్నీటి పర్యంతం తమయ్యారు. గ్రామ సర్పంచ్ రామాంజనేయ రెడ్డి, వైసిపి నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను సానుభూతిని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుబ్బారావు కేసు నమోదు చేశారు.

ఏపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు

వ్యవసాయ మోటార్లకు మీటర్లతో ప్రమాదం

- విద్యుత్ రెగ్యులేటరీ చట్టాన్ని తిప్పికొట్టాలి
- రైతు సంఘం సెమినార్‌లో వక్తలు వెల్లడి

హాజరైన వివిధ రంగాల ప్రతినిధులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/ కడప అర్బన్

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్‌మీటర్లను బిగించడం ప్రమాదకరమని, భవిష్యత్తులో ఉచిత విద్యుత్ ఎత్తివేతకు దారితీస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన 'వ్యవసాయ రంగ సంక్షోభం-పరిష్కార మార్గాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలోని 1.50 లక్షల వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వ్యవసాయబోర్ల మీటర్లకు ఆటో డెబిట్ చేస్తామనడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలోని హంద్రీనీవా ఎత్తిపోతలకు కరెంటు బిల్లు చెల్లించక పోవడంతో నిలిపివేయడం తెలిసిందేనన్నారు. సెల్, కేబుల్ టీవీల కనెక్షన్ తరహాలో బిల్లు లేకపోతే కరెంటు సరఫరా నిలిపివేయనున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగం మనుగడకు అవసర మైన రుణ విమోచన చట్టం, ఉచిత విద్యుత్ చట్టం, గిట్టుబాటు ధరల చట్టం అమలు చేయడం మీద ఆధారపడి ఉందన్నారు. దీనికితోడు వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో స్వామినాథన్ సిఫా రసులు అమలు చేయాలన్నారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యా మ్నాయ ప్రణాళికలు అమలు చేయాలన్నారు. దేశంలో వ్యవసాయ బోర్లకు మీటర్ల ఏర్పాటుకు రూ.1.27 లక్షల అవసరం మవుతాయని చెప్పారు. విద్యుత్ వినియోగాన్ని లెక్కించడానికి సబ్‌స్టేషన్లలో మీటర్లు ఉన్నాయని, ప్రత్యేకంగా మీటర్ల అవసరం లేదని తెలిపారు. ఢిల్లీ రైతాంగ చర్చల సందర్భంగా విద్యుత్ రెగ్యు టలేటరీ చట్టాన్ని రైతు లను సంప్ర దించిన అనంతరం ముందుకెళ్తామని చెప్పి, స్టాండింగ్ కమిటీకి పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కొత్త కనెక్షన్ అడిగిన వారికి స్మార్ట్‌మీటర్లు బిగించకుండా కనెక్షన్ ఇవ్వొద్దని గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. రాయలసీమ జిల్లాల్లో 4.50 లక్షల ఎకరాలకు మాత్రమే నికరజలాలు ఉన్నాయన్నారు. తెలుగుగంగ, గాలేరు-నగరి-2, హెచ్ఎన్ఎస్ఎస్-2, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేస్తే 27 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. కెఎస్ఆర్ఎం మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగం తమ పిల్లలకు వ్యవసాయక్షేత్రంలోకి దించితేనే అను భవంలోకి వస్తుందని తెలిపారు. కష్టనష్టాలను లెక్క చేయకుండా రైతు వ్యవసా యం సాగిస్తున్నారన్నారు. ఇటువంటి వాళ్ల శ్రమతో దేశం ముందుకు సాగుతోందన్నారు. ఇటువంటి రైతాంగాన్ని సాధ్యమైన మేరకు ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగం సమిష్టి పోరాటాలతోనే పాలకుల్లో కదలిక కలుగుతుందని తెలి పారు. వాణిజ్యవేత్తలు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయం చుకుంటే, రైతు ఉత్పత్తులకు రైతాంగం ధర నిర్ణయం చేసే రోజులు రావాలని ఆకాంక్షించారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ శివారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం రైతులను ఆత్మహత్యల వైపు నెడుతోందన్నారు. టమోటా రూపాయి అమ్ముతోందని, రైతు మార్కెట్ వినిత సరకు తీసుకురాని మరుసటి రోజే ధరలు మండ తాయని, ఎక్కడి నుంచి మార్కెట్లోకి సరకు వస్తుందో పాలకులకు తెలియాలన్నారు. ఇటువంటి దళారీ వ్యవస్థ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతోందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు భరోసా కల్పించే ఆర్‌బికెలు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, కార్యదర్శి దస్తగిరిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, మనోహర్, రామ్మోహన్, కె.శ్రీనివాసులరెడ్డి, పాపిరెడ్డి, చంద్రా రెడ్డి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

కమిషనర్‌తో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

నష్టపరిహారం చెల్లించాలి

-ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-కడప అర్బన్

మాసాపేటలో 70 ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్లను నగర పాలక సంస్థ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ కార్మికుల ఇళ్లను కూల్చివేయడం దారుణమని, నష్ట పరిహారం చెల్లించాలని ఏపీ ము న్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను కలసి సమస్యను విన్నవించారు. మాట్లాడారు. ఇక్కడ ప్రజలు కూలి, నాలి చేసుకుని జీవనం సాగించుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం హేయనీయమైన చర్య అని తెలిపారు. కనీసం నష్టపోయిన వారికి వేరే చోట స్థలముకానీ, ప్లాట్ కానీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేదని చెప్పారు. పేద దళితుల ఇళ్లు కాబట్టి నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తున్నారని విమర్శించారు. ము న్సిపల్ సిబ్బందికి చుట్టుపక్కల ఎక్కడా కనీసం బాడుగకు ఇల్లు ఇవ్వడం లేదని పేర్కొ న్నారు. పూర్తిగా ఇళ్లు కూల్చివేస్తే వారు ఎక్కడికి వెళ్లి నివాసం ఉం డాలని ప్రశ్నించారు. కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కమిషనర్ నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి మనో హర్, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకర రవి, నాయకులు సుబ్బారాయుడు, శ్రీధర్‌బాబు, శీరామ్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎస్‌పి

కడప అర్బన్ : పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్‌పి అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్ దాఖ లు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహన దారులను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయా లన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్ట డంతో పాటు నిఘా పెంచాలన్నారు. నిషేధిత గుట్కా, దేశీ అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎఎస్‌పి తుషార్ డూడి జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

'సీమ' అభివృద్ధికి ఐక్య ఉద్యమం

సదస్సులో సిపిఎం పిలుపు

పది అంశాలపై తీర్మానం

ప్రజాశక్తి-అనంతపురం

అత్యంత వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధికై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి-ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. ఈ సదస్సు బుధవారం నాడు ముగిసింది. అనంతరం సదస్సులో చర్చించిన అంశాలు, తీర్మానాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌లు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటుతనం, సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు. తీర్మానాల వివరాలు ఈ విధంగానున్నాయి.

తీర్మానాలివే...1.రాయలసీమ సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.50 వేలకోట్లు కేటాయించాలి. మూడు సంవత్సరాల్లో ఈ నిధులు ఖర్చు పెట్టాలి. 2.రాయలసీమలోని ప్రతిపాదిత ప్రాజెక్టులన్నీ మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలి. ఈ ప్రాంత సాగుభూమికి సంవత్సరానికి ఒక్క పంటకైనా నీరివ్వాలి. 3.రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 సంవత్సరాలు పన్ను రాయితీ కల్పించాలి. 4.కడప జిల్లాలో ప్రభుత్వరంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి. 5.అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యా లయం, బెల్, నాసిన్ సంస్థలు పూర్తి చేయాలి. కర్నూలులో రూ.400 కోట్లతో ట్రిపుల్‌ఐటి, రైల్వేకోచ్ నిర్మాణ పరిశ్రమ స్థాపించాలి. తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్ హామీ అమలు చేయాలి. 6. వృత్తిదారులకు రక్షణ కల్పించాలి. చేనేతలో 11 రకాల రిజర్వేషన్లు అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ పటిష్టంగా అమలు జరపాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా ఈ తరగతుల అభివృద్ధికి, స్వయం ఉపాధికి నిధులు కేటాయించాలి. 7.హంద్రీనీవాకు 80 టిఎంసిలు నీరు కేటాయించాలి. పిల్ల కాలువలు తవ్వి ఆయకట్టుకు నీరివ్వాలి. 8.రాయలసీమలో మైనింగు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలి. మైనింగు ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం రాయలసీమ ప్రాంతాభివృద్ధికి కేటాయించాలి. 9.గత ప్రభుత్వ శాసనసభలో రాయలసీమకు ప్రకటించిన అభివృద్ధి పథకాలను పూర్తి చేయడంతోపాటు, కొత్త పరిష్కార చర్యలను చేపట్టాలి. 10.కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పజెప్పే విధానాన్ని ఆపాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మిగులు భూమిని పేదలకు పంచాలి.

అనర్హుల ఓట్లను తొలగించాలి

ప్రజాశక్తి కడప అర్బన్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా నమోదైన అనర్హుల ఓట్లను తొలగించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్టీయు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఎం.విజయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌టియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో కొంతమంది అధికారులు ఎన్నికల కమిషన్ సూచించినలు, నిబంధనలు పాటించకుండా అనర్హులైన వారికి ఓటు హక్కు కల్పించేలా, ధృవీ కరణ పత్రాలు జారీ చేయడం, ఎన్నికల అధికారులు వాటిని ఆమోదించడం సరికాదన్నారు. తప్పుడు దరఖాస్తులను ఆమోదించిన అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకులందరూ జరుగుతున్న కుట్రలను గమనించి, ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమించాలని చెప్పారు. ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజాసంఘాలు బలపరుస్తున్న ఉద్యమనేతలు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులాంటి ఉద్యమనేతలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఇలియాస్ బాషా, యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మహేష్, కరీముల్లా, ఎఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు సుబ్రమణ్యం, బాదుల్లా, బషీరున్నిసా, విజయలక్ష్మి ,దస్తగిరి, మద్దిలేటి, మల్లికార్జున పాల్గొన్నారు.

టిడిపి ఎస్‌సి సెల్ మండల కమిటీ ఎన్నిక

వల్లూరు : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబర్ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌సి సెల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మద్దూరి సురేష్ , ఉపాధ్యక్షులుగా ధన్యాసి అంజయ్య, ఉపాధ్యక్షులు బసిగాల్ల మునిసుబ్బయ్య, ప్రధాన కార్యద ర్శిగా హరికుమార్ మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ కార్యదర్శి కొండల చిన్నయ్య , కమలాపురం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చెన్నూరు రాంప్రసాద్ , కమలాపురం ఉపాధ్యక్షులు మేరీ ప్రసాద్ , దేవాంజ నేయులు, పుల్లగూర శ్రీనివాసులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలి

కలసపాడు : సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని ఎంపిడిఓ మహ బూబ్‌బీ అన్నారు. బుధవారం మహానందిపల్లె సచివాలయంలో సిబ్బంది, వాలంటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కుటుంబానికీ అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందని చెప్పారు.జగనన్న పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరలో పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటుచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి గంధం మురారి, పంచాయతీ సెక్రటరీ , వసంత కుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన

కలసపాడు :మండలంలోని పిడుగుపల్లి నుంచి లింగారెడ్డిపల్లి మీదుగా రణంవారి పల్లె వరకు పిఎంజెఆర్‌వై నిధులతో ఏర్పాటు చేస్తున్న రహదారి పనులను పిఆర్ ఎస్ఇ జి.వి. శ్రీనివాసరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్ రామ్మోహన్‌రెడ్డితో మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని, రహదారుల మీద ఎగుడు దిగుడు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం లింగారెడ్డిపల్లె సచివాలయ ఇంజినీ రింగ్ అసిస్టెంట్ మేఘనతో మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ గ్రామీణాభివృద్ధి కింద రహదారులు ఎంతవరకు పనులు పూర్తయ్యాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఎంపీపీ, ఎంపీ నిధుల నుంచి మెటల్ రోడ్ల పనులు ప్రారంభ మయ్యాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు ఎ.గురువిరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్, రామ్మోహన్‌రెడ్డి, డిఇలు పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ధర్నా

కడప అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఎఫ్, ఏపిజిఎల్, డిఏ అరియర్లు, సరెండర్ లీవులు తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు విడుదల కోసం రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఈనెల 22న ధర్నా నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బి.హరి ప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి కె.విజయ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సి చర్చల సందర్భంగా ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక బకాయిలన్నింటిని మార్చి 2022 నాటికి చెల్లి స్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఇప్పటివరకు చెల్లించలేదని విమ ర్శించారు. కలెక్టరేట్ ధర్నాకు ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 30 విజయవాడలో రాష్ట్రస్థాయి పోరాటానికి సన్నద్ధమవుతామని తెలిపారు.

సీమ హక్కుల కోసం పోరాటం

కడప : శ్రీ బాగ్ వాడంబడిక ఒప్పందం చేసుకుని 85 ఏళ్ల పూర్తి అయిన సంద ర్భంగా సీమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరమెంతైనా ఉందని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కె సురేష్ బాబు పిలుపునిచ్చారు. కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో శ్రీబాగ్ ఒప్పందం చైర్మన్ ఆఫ్ కమిటీ కోటిరెడ్డి విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటాలు చేశారన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం వికేంద్రీకరణ కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆమోదం తెలిపారు అన్నారు. మూడు రాజధానుల ద్వారా ప్రతి ప్రాంతమూ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నారపు రెడ్డి సుబ్బారెడ్డి, సుభాన్‌బాష, తోట కృష్ణ , దేవి రెడ్డి ఆదిత్య ,నిత్యానంద రెడ్డి, కాల్ టాక్స్ హఫీజుల్లా, సోహెల్ అహ్మద్, బంగారు నాగయ్య, బండి ప్రసాద్, షఫీ, కరిముల్లా పాల్గొన్నారు.

నీలి శ్రీనివాసరావును సన్మానించిన నాయకులు

ప్రజాశక్తి - కడప

నీలి శ్రీనివాసరావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుకు 55వ జన్మదిన శుభాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేశారు. బుధవారం జిల్లా కాం గ్రెస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన్ను సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి, కేక్ కట్ చేయి ంచారు. జ్ఞాపికను అందజేశారు. అనంతరం నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎంతో అభిమానంతో పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. 2024లో పార్టీని రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి తీసుకురావడంలో తన వంతు పాత్ర నిర్వహిస్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, నగర ఉపాధ్యక్షుడు మధు రెడ్డి, బీసీ నేత బండ ఎరుకలయ్య, మహిళ నేత మల్లికా బేగం పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు

కడప :యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా కోటపాటి లక్ష్మయ్య బుధవారం ఆన్‌లైన్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్న సందర్భ ంగా తాను యువజన రాష్ట్ర అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేశానని తెలి పారు. తన విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

అందరికీ సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ

పోరుమామిళ్ల టౌన్ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని బద్వేల్ ఎంఎల్ఎ డాక్టర్ సుధా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గానుగపెంట పంచాయతీలోని గానుగపెంట, కొట్టాలపల్లె, పాతూరు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి నాగార్జున రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీనతలను వీడితే విజయం మీదే

ప్రజాశక్తి - చింతకొమ్మ దిన్నె

మాట్లాడతున్న సినీ నటులు ప్రదీప్‌కుమార్

బలహీనతలను తగ్గించుకుని బలాన్ని పెంచుకుంటూ పోతే విజయం సాధిస్తారని వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రముఖ సినీ నట్లు ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అన్నమాచార్య ఇంజి నీరిం గ్ కళాశాలలో వ్యక్తిత్వ వికా సంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 'మీ మనసుకు మీరే యజ మాని అని, మీ జీవితానికి మీరే మార్గ దర్శకులు ' అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులను రేపటి భావి భారత పౌరు లుగా తీర్చిదిద్దాలని ఉపదేశించారు, ముందుగా మనకున్న బలాన్ని విశ్లేషిం చుకోవాలని చెప్పారు. చదువు పూర్తవ్వ గానే జీవితానికి పరమావధి కాదన్నా దని, అది ఆరంభం మాత్రమే అని భావించి ముందుకు సాగితే మరిన్ని విజ యాలను సాధించవచ్చు అని పేర్కొ న్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం కోసం ఉన్నతమైన వ్యక్తులచే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇలాంటి సదస్సులను ప్రతి విద్యార్థీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరా రు. కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎంపికైన విద్యార్థులతో ఎమ్‌డి చంద్ర ఓబుల్‌రెడ్డి

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం సిఎస్‌సి చదువుతున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాట రని కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ వి.ఎస్ .ఎస్. మూర్తి తెలిపారు. కళాశా లలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహేంద్ర (హైదరాబాద్) ఆధ్వర్యంలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. తరుణ్ సాయి, ఎస్ఎండి హర్షద్ అలీ, షేక్ సులేమాన్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. ఏడాదికి రూ. 3.25 లక్షల వేతనం ఉంటుందని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు.

రక్తదాన శిబిరం

కడప అర్బన్ :బబ్లూ యూత్ అసోసియేషన్, ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యురాలు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహి ంచారు..ముఖ్య అతిధిగా వైసిపి నాయకుడు డాక్టర్ సుహైల్ అహ్మద్, ఐపిఎల్ క్రీడాకారుడు పి.విజయ్ కుమార్ రక్తదాన శిబిరానికి విచ్చేసి బబ్లూ యూత్ అసోషియేషన్, ఖున్ కా రిష్టా ట్రస్ట్ చైర్మన్ యం.తారిఖ్ అలీ, సంస్థ ప్రతినిధులు రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందించారు. ఖూన్ కా రిష్టా సభ్యులు సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో అనంతరం జాతీయ హ్యూమన్ రైట్స్ ఉప అధ్యక్షుడు సుకుమార్, ఖూన్ కా రిష్టా ఛైర్మెన్ ఎం.తారిఖ్ అలీ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

ఒకే చోట అనేక సేవలు : జడ్జి

కడప : ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్నహస్తం వన్ స్టాప్ సెంటర్ (సఖి) అని, ఒకే చోట అనేక సేవలు లభిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. బుధవారం ఆమె రిమ్స్ ఆవరణలోని వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్ లో ఉన్న మహిళలతో మాట్లాడారు. అక్కడున్న రిజిస్టర్ లను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం ,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు.

విద్యార్థులకు పఠనం ముఖ్యం

వల్లూరు :విద్యార్థులకు పుస్తక పఠనం ముఖ్యమని, గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞాన పుస్తకాలు చదవాలని పంచాయతీ కార్యదర్శి బలరామమూర్తి సూచించారు. జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారాలుగా గ్రంథాయాలు విరాజిల్లుతున్నాయన్నారు. విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలను సందర్శించడం అలవర్చుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఉద్యమకారులైన ఐఎంకి వెంకటరమణయ్య , పాతూరి నాగభూషణం, ఎస్సార్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. నెహ్రు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని వెంకటేశ్వరమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు

కడప అర్బన్ : విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అం బవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని గాంధీ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశా లను సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ క్రమశిక్షణతో చదు వుకోవాలన్నారు. పాఠ్యాంశంలోని పుస్తకాలేగాక సమాజం గురించి సమా జంలో జరిగే సంఘ టనలు అధ్యయనం చేయాలన్నారు. చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సత్య, సుజాతమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న పిఒ

హామీలను నిలబెట్టుకోవాలి

బద్వేలు : మున్సిపల్ కార్మికులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కాలువ నాగేంద్రబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు బిర్రు విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కంచుపాటి తిరుపాల్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పట్టణ 6వ మహాసభలు నిర్వహించారు. ముం దుగా ఆరవ పట్టణ మహాసభల ప్రారంభ సూచికగా జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు మర్చిపోయి అదనపు భారాలు మోపుతోందని వాపోయారు. కార్మికుల హక్కులను ప్రధాని నరేంద్ర మోడీ నాశనం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అందుకు మద్దతు మద్దతు తెలపడం దారుణం అన్నారు. అటు వంటి విధానాలు ఆపాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడు తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహాసభలో యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జి. శ్రీనివాసులు, కె. శివకుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు హరి, ఉపాధ్యక్షులు దేవమ్మ, కార్యదర్శులు నాగేంద్రబాబు, ప్రవీణ్, కోశాధికారి యన్.పాలయ్య, నాయకులు, 60 మంది కార్మికులు పాల్గొన్నారు.

రహదారికి ఇరువైపులా చెట్లు తొలగింపు
- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని వేల్పుచెర్ల గ్రామం నుంచి ఉప్పలూరు వెళ్లే దారిలో ఉన్న చెట్లను బుధవారం తొలించారు. 'ప్రమాదకర మలుపులు.. వాహన దారులు ఇక్కట్లు' అనే శీర్షికన ప్రజాశక్తి దిన పత్రికలో బుధవారం వచ్చిన కథనానికి ఆర్అంబ్బి అధికారులు స్పందిం చారు. రోడ్డుకిరు వైపులా ఉన్న కంపచెట్లను జెసిబి యంత్రంతో తొలగించారు. రహదారి వాహనదారులకు కన బడేలా చేశారు. దీంతో పలువురు వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

చెట్లు తొలగిస్తున్న జెసిబి యంత్రం

కమ్ముకున్న పొగమంచు

ప్రజాశక్తి - చాపాడు

మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. పొగమంచు పొలాలను, రోడ్లను కమ్ముకుంటున్నాయి. రహ దారులపై బుధవారం ఉదయం 7.30 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుంది. దీంతో వాహనదారులు ఇబ్బం దులు పడ్డారు. చలితీవ్రత పెరగడంతో రైతులు, కూలీలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్డు కనిపించని విధంగా అలముకున్న పొగమంచు

వెండి ఆభరణాలు వితరణ

ప్రజాశక్తి - వేంపల్లె

శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి ఒక కిలో 300 గ్రాములు వెండి ఆభరణాలను దాతలు వితరణ చేశారు. అన్నమయ్య జిల్లా రాయ చోటికి చెందిన మందపాటి వెంకటేశ్వర్లు అనే దాత రెండు వెండి పాదాలు, రెండు మువ్వల గజ్జెలను బుధవారం దేవస్థానం చైర్మన్ వెంకటేష్‌కు అంద జేశారు. దాత వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఆలయం తరుపున సత్కరించారు. దాత వెండి ఆభరణాలు ఇవ్వడం సంతోషకరమని ఆలయ ఇఒ శ్రీధర్ తెలిపారు. దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్, పాలక మండలి సభ్యుడు అరవింద్, దాత కుటుంబ సభ్యులు త్రివేణి, లేఖశ్రీ, విధిత్, ఆలయ సిబ్బంది కొండయ్య పాల్గొన్నారు.

వెండి ఆభరణాలు అందిస్తున్న దాత వెంకటేశ్వర్లు

19న ముద్దనూరు మండల సమావేశం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిపి ప్రదీప్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రమణారెడ్డి తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి వంటి వాటిపై చర్చించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు సమావేశానికి మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపి టిసిలు, కార్యదర్శులు తప్పక హాజరు కావాలన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో రెండు నెలలకు గాను మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, నంద్యాల అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హుండీ కానుకల లెక్కింపును చేపట్టారు. మూడు హుం డీలను లెక్కించగా.. రూ.16,07, 843 నగదు, 11 గ్రాములు బంగారు, నాలుగు వందల గ్రాములు వెండి వచ్చినట్లు తెలి పారు. మేనేజర్ ఈశ్వరయ్య, బ్యాంకు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

విఆర్ఒపై కత్తితో దాడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల తహశీల్దార్ కార్యాలయంలో రాగిపాటి పెద్ద మస్తాన్ అనే వ్యక్తి పట్టణ విఆర్ఒ క్రిష్ణమోహన్ రావుపై కత్తితో దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నగరగుట్ట ప్రాంతంలో భూమికి సంబంధించి రాగిపాటి మస్తాన్ బుధ వారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆన్‌లైన్‌లోకి ఎక్కిం చాలని విఆర్ఒను అడి గాడు. దీనికి సంబంధించి భూమి కోర్టులో ఉందని విఆర్ఒ చెప్పడంతో ఆగ్రహించిన మస్తాన్‌రావు తన వద్దనున్న కత్తితో విఆర్ఒ వెనుక వైపు పొడిచాడు. అక్కడే ఉన్న సహ ఉద్యోగులు వెంటనే కత్తితో దాడి చేసిన వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కిత్స కోసం విఆర్ఒను ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై విఆర్ఒ మాట్లాడుతూ 2008 నుంచి ఈ వ్యక్తి భూమి కోసం తిరుగుతూన్నాడని, భూమికి సంబంధించి కోర్టులో ఉందని, గతంలో అతని పేరు మీద కాగితాలు అయితే ఉండేవని తెలి పారు. 2008లో భూసేకరణలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిం దన్నారు. అతనికి ఎన్నిసార్లు చెప్పినా కూడా ఆన్‌లైన్‌లో ఎక్కించాలని వస్తూ ఉం టారని తెలిపారు. ఈ విషయమై మళ్లీ కార్యాలయానికి వచ్చాడన్నారు.విఆర్ఒ క్రిష్ణమోహన్‌రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన విఆర్ఒ క్రిష్ణమోహన్‌రావు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రొద్దుటూరు శాఖ సంఘ నాయకులు పసుపులేటి శివకృష్ణ కోరారు. రాష్ట్రవ్యాప్త పిలు పులో భాగంగా బుధ వారం స్థానిక జిల్లా ఆసు పత్రి ఆవరణలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ సిఎం జగన్ ఆదేశాల మేరకు జిఒ నెం 549 మేరకు రూ.16,000 వేతనం అందడం లేదన్నారు. ఇఎస్ఐ కార్డులు ఇవ్వకపోవడంతోపాటు ఉద్యోగుల ఖాతాల్లో ఇపి ఎఫ్ సక్రమంగా జమచేయడం లేదన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు శానిటేషన్ కార్మికుల కడుపు కొడుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యలను వైద్యాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. కడప నుండి వచ్చిన డిసి హెచ్ స్పందిస్తూ ఉద్యోగ గుర్తింపు కార్డులతో పాటు ఇఎస్ఐ కార్డులు ఇస్తామ న్నారు. పిఎఫ్ జమలో అన్యాయం జరిగి ఉంటే ఏజెన్సీపై చర్యలకు ఆదేశి స్తామ న్నారు. మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

వికేంద్రీకరణతోనే ప్రాంతాల అభివృద్ధి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వికేంద్రీకరణతోనే ప్రాంతాల అభి వృద్ధి సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. పట్టణం లోని శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి కళ్యాణ మం డపంలో బుధవారం అభివృద్ధి వికేంద్రీకరణపై అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, దేవాలయాల కమిటీ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, సమన్వయ కర్త నాగేశ్వర్‌రెడ్డి, మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొండారెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు నారాయణ స్వామి, దూదేకుల సంఘం నాయకులు రసూల్, వైద్యులు నాయక్, సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, లింగాల, వేముల నాయకులు బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ లింగారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడారు. వందేళ్లుగా రాయలసీమకు విద్య, వైద్య, సాగునీరు రంగాల అభివృద్ధిలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి ఒకేచోట కేంద్రీకృతమైనప్పుడే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయని వివ రించారు. వెనుకబడిన రాయలసీమ వాసులకు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదించిన మూడు రాజధానుల తీర్మానంతో మనలో చిగురించిన ఆశలను నిజం చేసు కునేందుకు దానిని బలపరుద్దాం అని పిలు పునిచ్చారు. ఆ మేరకు సమావేశానికి హాజరైన మేధావులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో స్థానిక పలువురు మేధావులు, రాజకీయలకు అతీతంగా వివిధ వర్గాల సంఘ నాయకులు, కౌన్సిలర్లు, అంకా లమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, పదవి విరమణ చేసిన ఉద్యోగులు, కార్మిక, కర్షక నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లింగాల ఉషారాణి, వరప్రసాద్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి శేఖర్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలో భాగంగా వికేంద్రీకరణకు మద్దతుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సిఎం తలపెట్టిన మూడు రాజధానుల ప్రతిపాదనకు తాను పూర్తి మద్దతు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రాజధానుల వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ జేష్టాది శారదా, ఉప మండల అధ్యక్షుడు ఆసం దస్తగిరిరెడ్డి, తహశీల్దార్ నజీర్ అహమ్మద్, ఎంపిడిఒ ఉపేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

ప్రజాశకి - పులివెందుల రూరల్

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉషారాణి మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ఎంతోమంది పోరాటయోధుల త్యాగపలమే మనం ఈరోజు ఇలా స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నాంది, ఇక్కడ ఎన్నో పుస్తకాలను చదవడం వల్ల కొత్త విషయాలు నేర్చుకోవచ్చున్నారు. కార్యక్రమంలో వేముల మండల పరిశీలకుడు వేల్పుల గ్రామం లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము), డాక్టర్ నాయక్, పాఠకులు, లైబ్రెయిన్ కృష్ణకిషోర్ రెడ్డి, రాజు ఉన్నారు.

వేముల : పుస్తకం ఓ మంచి నేస్తమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉద్యమకారుల సేవలను కొనియాడారు. వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ చంద్రశేఖర రావు, లైబ్రేరియన్ గంగాధర్ యాదవ్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయంగా మారాలని పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరు వెంకట రమణయ్య, విశ్రాంత తెలుగు పండితులు వి.యం.భాస్కరాజు పేర్కొన్నారు. రామేశ్వరంలోని గ్రంథాలయంలో బుధవారం వారోత్సవాల సందర్భంగా వారు గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, రవిబాబు, ఉపాధ్యాయుడు భాస్కర్, శ్రీనివాసులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోరాటయోధుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న లింగాల ఉషారాణి

చాపాడు : విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని గ్రంథాలయ అధికారి శివశంకర్‌రెడ్డి కోరారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు రావాలన్నారు. ఇక్కడ అన్ని రంగాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయ ఉద్యమానికి పాటుపడిన నాయకుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చాపాడు గ్రామ ఉపసర్పంచ్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు అహ్మద్, బిడిసి భైరవుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట తప్పిన జగన్‌కు ఓటెందుకు వేయాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

కడప స్టీల్ ప్లాంట్‌పై మాట తప్పిన సిఎం జగన్ పార్టీకి జిల్లా ప్రజలు ఎందుకు ఓటు వేయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల్లో 95శాతం అమలు చేశామని,, కాబట్టి 175 సీట్లు గెలుస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బొంకర బొంకర పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత' అన్నట్లుంది జగన్ వాలకమని ఎద్దేవా చేశారు. అబద్ధాలు జగన్ కవల పిల్లలు అన్నారు. నవరత్నాలకే దిక్కులేదని విమర్శించారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు గ్యారంటీ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారన్నారు. పంట ఉత్పత్తులను కొనేవారు లేక టమోటా, ఉల్లి ఇతర పంటలను రైతులు పొలాల్లోనే వదిలి వేస్తున్నట్లు వివరించారు. వైసిపి పాలనలో రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని ఇంత వరకు వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. జగన్ పార్టీకి 175 కాదు 13సీట్లు మాత్రమే వస్తాయని తులసిరెడ్డి పేర్కొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సహకార సంఘాలను బలోపేతం చేయాలని తొండూరు మండల వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, డిసిసి బ్యాంకు సిఇఒ రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగం గా బుధవారం బొగుడిపల్లి సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 72 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. వాటిని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. సహకార బ్యాంకు సర్వతో ముఖాభివృద్ధికి ప్రజల సహకారం ముఖ్య మన్నారు. తక్కువ వడ్డీతో సహకార బ్యాంకులో రుణాలు ఇస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కిషోర్, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఇఒ రాజేంద్రకుమార్

పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు : ఎంపిపి

మండల సమావేశాన్ని నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - మైలవరం

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదని ఎంపిపి చేరెడ్డి సావిత్రి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. చాలా గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, వెంటనే వాటిని సరి చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పలువురు సర్పంచులు ఆయా గ్రామాల సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ తిరుపతయ్య, ఉపాధ్యక్షులు రామయ్య, ఆర్ఐ కరీముల్లా, అధికారులు, ప్రజాప్రతినిధులు బాషా, రాము, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

డ్రిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వం రైతులకు చేయూత నిచ్చేందుకు సబ్సిడీతో అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మ నీటి పారుదల పథకం జిల్లా అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభాభవనంలో బుధవారం రవీంద్రనాథ్‌రెడ్డి, స్థానిక సహాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య అధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాయితీ గురించి వివరించారు. ప్రతి గ్రామంలో డ్రిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు వెంటనే సూక్ష్మ సేద్య పరికరాలను అమర్చేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఎడిఎవెంకటసుబ్బయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రతి రైతుకు డ్రిప్, స్ప్రింక్లర్లు పరికరాలు అమర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్విని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఒ వెంకటకృష్ణారెడ్డి, ఎపిఎంఐపి ఎంఐ ఎఒ యేసునాథ్ రెడ్డి, ఫీల్డ్ కో- ఆర్డినేటర్లు, ముద్దనూరు, కొండాపురం, సింహాద్రిపురం, తొండూరు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తడి,పొడి చెత్తపై స్థానిక మహిళలకు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ పేర్కొన్నారు. ఆ మేరకు బుధవారం ఆయన తడి, పొడి చెత్తను వేరుచేసి తమ ఇంటి వద్దకు వచ్చు మున్సిపల్ వాహనాలకు అందించేలా చూడాలన్నారు. స్థానిక రాణివనం సచివాలయంలో మెప్మా ఆర్‌పిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యఅతిథిగా మెప్మా పిడి రామ్మోహన్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో మెప్మా అధికారులు గోపి, విమల, వసంత్, శానిటేరీ సెక్రటరీలు చంద్రావతి, లక్ష్మి, రమేష్, ప్రసాద్, సిద్దేశ్వరయ్య, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్ చేతన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా విద్యార్థి ఆసిఫా బహుమతిని అందుకున్నారు. సమాజంలో పోలీసుల పాత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఆసిఫా ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు సంతోషంగా ఉందని కరస్పాండెంట్ తెలిపారు.

ఎస్‌డిజి సర్వేపై కమిషనర్ ఆరా

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌డిజి సర్వే గురించి సచివాలయ సిబ్బందితో బుధవారం పురపాలక కమిషన్ నర్సిం హారెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన పలు సచివాలయాలను తనిఖీ చేశారు. వెంకటాపురం వార్డు సిబ్బంది హాజరు పట్టి, రికార్డులను పరిశీ లించారు. అనంతరం కంపోస్ట్ యార్డులో జరు గుతున్న తడి,పొడి చెత్త వేరు చేసే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ పాల్గొన్నారు.

సచివాలయ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

600 మందికి అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బలిజ సంఘం నాయకులు కడియాల లక్ష్మినారాయణ బుధవారం 600 మంది అయ్యప్పలకు అన్నదానాన్ని (బిక్ష) ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా ఆయన అన్న దాన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీ. స్వచ్ఛంద సేవా కార్య క్రమాల్లో కూడా ముందుంటూ తనకు చేతనైనంత సాయాన్ని అందిస్తుంటారు. కార్యక్రమంలో రంగనాథస్వామి దేవస్థానం మాజీ వెంకటసుబ్బయ్య ఉన్నారు.

అన్నదానం చేస్తున్న లక్ష్మీనారాయణ

నీటి సమస్య రాకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక శ్రీరాం నగర్ ప్రాంతంలోని ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో నీటి సమస్య రాకుండా చూసుకోవాలని పంచా యతీ కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి సిబ్బందిని ఆదే శించారు. బుధవారం సర్పంచు రాచినేని శ్రీను వాసులు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ఆ కాలనీలను పరిశీలించారు. నీటి సమస్యపై స్థానికులతో ఆరా తీశారు. తాగునీటి పైప్‌లైన్ల పనులను కూడా పరిశీలించారు. కాలనీలో మురుగు కాలువల్లోని చెత్తను, పూడికను తొలగించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ప్రతి రోజు కాలువలు శుభ్రం చేయాలన్నారు. సర్పంచు ఆదేశాల మేరకు కాలనీలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. నీటిని వథా చేయరాదని ప్రజలను కోరారు. రోడ్లపై చెత్త వేయకుండా ట్రాక్టర్లులో వేయాలన్నారు. కాలనీలో ఏమ్మైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు.

తాగునీటిపై చర్చిస్తున్న ఇఒ రవిశంకర్‌రెడ్డి

బొగ్గులపల్లెలో 'బాదుడే బాదుడు'

ప్రజాశక్తి - మైలవరం

మండల పరిధిలోని భోగాలకట్ట, బొగ్గులపల్లి గ్రామాల్లో బుధవారం టిడిపి నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలు నాయకులతో కలిసి ప్రతి గడపకు తిరిగారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే 2024 ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తేవాలని భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. జమ్మలమడుగు ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం, పాపిరెడ్డి, రాయల్ కిరణ్, హనుమంతు నాయక్, బాలచంద్రనాయక్, రాజారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున, ప్రతాపరెడ్డి, గంగిరెడ్డి, మునిరెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాదుడేబాదుడు కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి, టిడిపి నాయకులు

'మధ్యాహ్న భోజనం' తనిఖీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక పాత సత్రం పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరు ముద్ద కార్యక్రమాన్ని రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారమే ఇవ్వాలని సూచించారు. లేదంటే అధికారుల దృష్టికి తీసు కెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. భోజనం వడ్డింపుపై ఆయన విద్యార్థులతో ఆరా తీశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వానపల్లి కిషోర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తూ 17 విభాగాల్లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేస్తూ వాలంటీర్ల ద్వారా సర్వే చేపట్టినట్లు ఎంపిడిఒ రమణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురుమోహన్ తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ముద్దనూరు-1,2 సచివాలయాల్లో ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జరుగుతున్న సర్వేను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాలకు వెళ్లి సర్వే చేయాలన్నారు. ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్ల ద్వారా సర్వే చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు కుమారుడు ప్రశాంత్, మహిళా పోలీసు ఆకాంక్ష, వెల్ఫేర్ అసిస్టెంట్ తేజా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఇఒ

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
O.S.NO. 34 OF 2017
S.Mouliswara Reddy & others. **...Plaintiffs**
Vs.
S.Prumudha Devi & others. **...Defendants**

SUIT SUMMONS TO THE DEFENDANT NO.6

To,
6. K.Gangi Reddy, S/o K.Penchal Reddy, Hindu, aged about 47 years, residing at Mallemvari palle village, Pullampeta Mandal, Kadapa District.

Please take suit summons in the above matter it is posted to 29.12.2022 for yourappearance and you have to appear before the said Court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 29.12.2022

M.VANI,
P.MURALI KRISHNA REDDY,
Advocates,
TIRUPATI